క్లుప్తంగా

అలరించిన ఫుడ్‌ఫెస్టివల్


తయారు చేసిన వంటలు

కోరుట్ల: పట్టణంలోని రామకృష్ణ డిగ్రీ కళాశాలలో ఫుడ్ ఫెస్టివల్ సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన వంటకాలు అందరిని ఆకట్టుకున్నాయి. కళాశాల డైరెక్టర్ గాడిపల్లి హరిప్రియ అంజయ్య వంటకాలను పరిశీలించి విద్యార్థులను అభినందించి జ్ఞాపికలు అందించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బెజ్జారపు ప్రవీణ్, కరస్పాండెంట్ యాద రామకృష్ణ, అధ్యాపకులు రాజ్‌కుమార్, నాగరాజు, వేణు, సాయిరాం, శ్రీనివాస్, భూంరెడ్డి, రాజేందర్, నాగభూషనం, సాయి, నవ్య, గంగలక్ష్మీ, ఆసిమా, రాజమణి, రంజన, భార్గవీ, చారి పాల్గొన్నారు.

తడి, పొడి చెత్త వేరుచేయాలి


పరిశీలిస్తున్న డీఎల్‌పీవో శ్రీనివాస్

ఇబ్రహీంపట్నం: గ్రామాల్లో ఇంటింటికి జీపీ సిబ్బంది వెళ్లి తడి, పొడి చెత్తను సేకరించి వర్మి కంపోస్టు తయారుచేయాలని డీఎల్‌పీవో శ్రీనివాస్ సూచించారు. సోమవారం మండలంలోని వేములకుర్తి గ్రామంలో శ్మశానవాటిక, గ్రామంలో శుభ్రత పరిశుభ్రతను పరిశీలించారు. జీపీ రికార్డులు తనిఖీచేశారు. శ్మశానవాటికలో మరుగుదొడ్ల పనులు పూర్తికాలేదని వెంటనే పూర్తిచేయాలని సూచించారు. నర్సరీలో మొక్కలు ఎండిపోకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. మళ్లీ కరోనా కేసులు వస్తున్నందున పారిశుధ్యం పనులు చేపట్టాలన్నారు. ఎంపీవో కృపాకర్ పాల్గొన్నారు.

జెడ్పీచైర్‌పర్సన్‌ను కలిసిన జగిత్యాల క్లబ్ కార్యవర్గం


జెడ్పీచైర్‌పర్సన్‌తో నూతన కార్యవర్గం

జగిత్యాలజోన్: జెడ్పీ చైర్‌పర్సన్ దావ వసంతను సోమవారం జగిత్యాల క్లబ్ నూతన కార్యవర్గ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జెడ్పీచైర్‌పర్సన్ నూతన కార్యవర్గాన్ని అభినందించారు. జగిత్యాల క్లబ్‌కు తన సహాయ, సహకారాలుఅందిస్తానన్నారు. కార్యక్రమంలో జగిత్యాల క్లబ్ అధ్యక్షుడు ముస్కు నారాయణరెడ్డి, కార్యవర్గ సభ్యుల ఉన్నారు.

అంబేడ్కర్ విగ్రహావిష్కరణ విజయవంతం చేయాలి


పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

కోరుట్లరూరల్: మండలంలోని మోహన్‌రావుపేటలో ఈనెల 13న నిర్వహించే అంబేడ్కర్ విగ్రహావిష్కరణ సభ విజయవంతం చేయాలని అంబేడ్కర్ సంఘం నాయకులు కోరారు. ఈ మేరకు కోరుట్ల పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద సోమవారం కరపత్రం ఆవిష్కరించారు. విగ్రహావిష్కరణ సభకు జగిత్యాల జిల్లాలోని అన్ని గ్రామాల నుంచి ప్రజాప్రతినిధులు, ఉద్యమకారులు, మేధావులు, వక్తలు, యువకులు, విద్యార్థి, అంబేడ్కర్ సంఘం నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో అంబేడ్కర్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం


కథలాపూర్: మండలంలోని సిరికొండలో సీసీ రోడ్డు పనులను మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి సోమవారం ప్రారంభించారు. మెయిన్ రోడ్డు ఏరియాలో డీఎంఎఫ్‌టీ నిధులు రూ.2.30 లక్షలతో సీసీరోడ్డు నిర్మిస్తున్నట్లు అధికారులు తెలిపారు. మరోవైపు సహకార సంఘం ఏరియాలో సీసీరోడ్డు నిర్మిస్తున్నట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ చుక్క దేవరాజం, ఎంపీపీ జవ్వాజి రేవతి, జెడ్పీటీసీ నాగం భూమయ్య, సర్పంచ్ గాండ్ల వీణ, ఎంపీటీసీలు దొప్పల హైమావతి, కొండ ఆంజనేయులు, నాంపెల్లి శ్రీధర్, గడ్డం భూమరెడ్డి, ముదాం రవి పాల్గొన్నారు.


ఐక్యతతోనే మాలల అభివృద్ధి

జగిత్యాల: ఐక్యతతోనే మాలల అభివృద్ధి సాధ్యమని మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు మ్యాదరి శ్రీహరి అన్నారు. సోమవారం బీమారం మండలం మన్నెగూడెంకు చెందిన రవిని ప్రధానకార్యదర్శిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు నియమక పత్రాన్ని అందించారు. రాష్ట్ర ప్రధానకార్యదర్శి మహేశ్, కీర్తికుమార్, గంగాధర్, విష్ణు, రాకేశ్, గంగన్న, బోగికుమార్ పాల్గొన్నారు.

అరకిలోమీటరు దూరానికి... ఐదు కిలోమీటర్లు ప్రయాణం

- పంట పొలాలకు వెళ్లాలంటే మూడు గ్రామాల రైతులకు తప్పని ఇబ్బందులు
- మధ్యన వాగు దాటేందుకు వంతెన నిర్మించాలని వేడుకోలు...


వంతెన నిర్మించాల్సిన ప్రదేశం ఇక్కడే...


పెంబట్ల నుంచి పంట పొలాలకు వెళ్లాల్సిన దారి..

సారంగాపూర్: అరకిలోమీటర్ దూరం నడిస్తేపంట పొలాలకు చేరుకోవచ్చు..కానీ మధ్యనున్న వాగు ప్రవాహం కారణంగా ఐదు కిలోమీటర్లు ఇతర గ్రామాల మీదుగా ప్రయాణించి పంట పొలాలకు చేరుకోవాల్సి వస్తోందని పెంబట్ల గ్రామ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో పాటు పొలాల సమీపంలోని పెద్దమ ఆలయానికి నిత్యం పెంబట్ల గ్రామంతో పాటు, పాచంపేట, కోనాపూర్ గ్రామస్తులు అమ్మవారికి మొక్కులు చెల్లించేందుకు ఇక్కడికి వస్తుంటారు.

పెంబట్ల శివారుల్లో పంట పొలాలు

మండలంలోని పెంబట్ల గ్రామ రైతులకు చెందిన 600ఎకరాల వ్యవసాయభూములు గ్రామ శివారుల్లోని పెద్దమ్మ ఆలయం వద్ద ఉన్నాయి. ప్రతీరోజు పంట పొలాలకు వెళితే గాని తాము పడ్డ కష్టం చేతికి అందదనేది రైతుల భావన. రైతులు ఈ పంట పొలాలకు వెళ్లేందుకు గ్రామంలోని ఊరచెరువు కట్టమీది నుంచి అరకిలోమీటరు దూరంలోని పొలాలకు చేరుకోవచ్చు. కట్టదాటిన తర్వాత గతంలో ఈఊరచెరువుకు మత్తడినిర్మించారు. కట్టమీది నుంచి కాలినడకన వచ్చి, మత్తడి మీది నుంచి పొలాలకు వెళ్లేందుకు కేవలం పది నిముషాల సమయం పడుతుంది. కట్టమీద మట్టిరోడ్డుగా ఉన్న రైతులకు పెద్దసమస్యగా లేదు. మత్తడి మీది నుంచి ఎప్పుడు నీరు పొంగిపొర్లుతుండడంతో పాటు వర్షాకాలంలో ఎగువనున్న గుట్టలపై నుంచి వచ్చే భారీ వరద ఊరచెరువు నిండి మత్తడిపై నుంచి రెండుమీటర్ల ఎత్తుతో ప్రవాహం ఉంటుంది. దీనిని దాటేందుకు ప్రయాణిస్తే ఆచూకీ కూడ లభ్యం కాదు. గతంలో ఈ మత్తడిని వర్షాకాలంలో రైతులు దాటేందుకు యత్నిస్తుండగా ఎడ్లబండి వాగులో కొట్టుకుపోయిందని రైతులు చెబుతున్నారు.

మత్తడి దాటలేక మరో గ్రామం నుంచి పంట పొలాలకు ...

మత్తడి మీద ఎప్పుడు నీటి ప్రవాహం ఉండడంతో పెంబట్ల రైతులు పెంబట్ల నుంచి లక్ష్మీదేవిపల్లి మీదుగా రంగపేట గ్రామం వైపునున్న రోడ్డువెంట పంటపొలాలకు చేరుకుంటున్నారు. దీంతో ఈ రోడ్డు గుండా వెళితే దాదాపు 5 కిలోమీటర్ల కంటే ఎక్కువ దూరం ప్రయాణించాల్సి వస్తోందని, దీంతో చాలా కష్టం అవుతోందని రైతులు చెబుతున్నారు. పంట పొలాలకు వెళ్లే మహిళలు ఇంటికి చేరుకునేందుకు తప్పనిసరిగా ఐదు కిలోమీటర్లు ప్రయాణించిలక్ష్మీదేవిపల్లి మీదుగాపెంబట్ల చేరుకుంటున్నారు

ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లాం



మత్తడి దాటేందుకు సమీపంలో వంతెన నిర్మించాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్‌ల దృష్టికి తీసుకెళ్లాం. కట్టను ఆనుకుని శ్మశాన వాటిక, పంట పొలాలు ఉన్నాయి. కట్టపై తారు రోడ్డు నిర్మించి వంతెన నిర్మించే ప్రజల సమస్య తీరుతుంది.

– బొడ్డుపల్లి రాజన్న, సర్పంచ్,పెంబట్ల

ప్రతీరోజు సమస్యే



పంట పొలాలకు వెళ్లేందుకు ప్రతీరోజు సమస్యే అవుతోంది. ఊరచెరువు నుంచి దిగువకు ఎప్పుడు నీరు పారుతుండడంతో మత్తడి దాటాలంటే భయపడాల్సి వస్తోంది.

– మైదం ప్రభాకర్, రైతు, పెంబట్ల

రెండున్నర ఎకరాల భూమి ఉంది



నాకు రెండున్నర ఎకరాల భూమి ఉంది. ప్రతీరోజు పంట పొలానికి వెళ్లాల్సి ఉంటుంది. వాగు దాటడం సమస్యగా ఉంది. దీనిపై ప్రభుత్వం వంతెన నిర్మించి రైతుల ఇబ్బందులు తొలగించాలి.

– చీపిరిశెట్టి మహేశ్, రైతు, పెంబట్ల

రూ. 2.34 కోట్లతో ప్రతిపాదనలు

పెంబట్ల గ్రామం ఊరచెరువు కట్టమీది నుంచి పెద్దమ్మ ఆలయం వైపు పంట పొలాలకు వెళ్లే దారికి రూ.2.34 కోట్లతో ఇటీవల ప్రతిపాదనలు పంపించాం. ఈ నిధులు మంజూరు కాగానే వంతెన నిర్మాణంతో పాటు, రోడ్డు నిర్మాణం చేపడతాం.

భూపతి, పంచాయతీరాజ్ ఏఈ

కొమొరెడ్డి రామ్‌కు నివాళి

మెట్‌పల్లి: మాజీ ఎమ్మెల్యే కొమొరెడ్డి రామ్‌కు ఆదివారం రాత్రి పలుగ్రామాల్లో నివాళులర్పించారు. వేంపేట, వెంకట్రావ్‌పేటల్లో కొవ్వొత్తులతో నివాళులర్పించారు. మార్కెట్‌యార్డులో సోమవారం గంజు వర్తక సంఘం ఆధ్వర్యంలో రెండు నిముషాలు మౌనం పాటించి సంతాపం తెలిపారు. రిటైర్డ్ ఎస్పీ రమేశ్ బాబు, మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య రామ్ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ఏఎంసీ చైర్‌పర్సన్ బాధ్యతలు

కథలాపూర్: ఏఎంసీ చైర్‌పర్సన్‌గా నియమితులైన గుండారపు సౌజన్య సోమవారం మార్కెట్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. వైస్‌చైర్మన్ సోమ దేవేందర్‌రెడ్డి, డైరెక్టర్లు కొత్తపెల్లి శ్రీనివాస్, జెల్ల వేణు, సబ్బని గంగు, దాసరి గంగాధర్ బాధ్యతలు స్వీకరించారు. మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, ఎంపీపీ రేవతి, నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఇంటి ముట్టడికి యత్నం

మెట్‌పల్లి: పేపర్ లీక్‌ను నిరసిస్తూ యూత్ కాంగ్రెస్ నాయకులు సోమవారం పట్టణంలో ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు ఇంటిముట్టడికి యత్నించారు. దీనిపై ముందస్తు సమాచారం ఉండడంతో ఎమ్మెల్యే ఇంటివద్ద ఉదయమే అధికారులు బందోబస్తు ఏర్పాటుచేశారు. అనంతరం యూత్‌కాంగ్రెస్ నాయకులు అక్కడకు చేరుకుని ఆందోళనకు యత్నించగా, పోలీసులు అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా నాయకులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

రాజకీయ లబ్ధికోసమే రాద్ధాంతం

జగిత్యాల: రాజకీయ లబ్ధికోసమే రాద్ధాంతం చేస్తున్నారని డీసీఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. సోమవారం వీఆర్‌కే కళాశాల వద్ద విలేకరులతో మాట్లాడుతూ.. కౌంటింగ్‌లో ఎలాంటి అక్రమాలు జరగలేదని, అప్పుడు జరిగిన కౌంటింగ్‌ను 3–4 సార్లు చేశామన్నారు. అప్పటి అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌పై రాజకీయ లబ్ధిపొందేందుకే లక్ష్మణ్‌కుమార్ కేసువేశారని, ఎలాంటి అక్రమాలు జరగలేదని ఆయన పేర్కొన్నారు. స్ట్రాంగ్‌రూమ్‌లకు సంబంధించి అధికారుల నిర్ణయమే ఉంటుందని పేర్కొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్
- దోబీఘాట్‌ను మోతెకు మార్చాలని రజక సంఘం నాయకుల వినతి


పనులు పరిశీలిస్తున్న సంజయ్‌కుమార్

జగిత్యాల: సీఎం సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్, జెడ్పీచైర్‌పర్సన్ దావ వసంత అన్నారు. సోమవారం పట్టణానికి చెందిన 68 మంది లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్‌లో మంజూరైన రూ.17.55 లక్షల విలువైన చెక్కులను, రూరల్ మండలానికి చెందిన 50మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.13.65 లక్షల విలువైన చెక్కులు పంపిణీచేశారు. ప్రస్తుతం జగిత్యాల ప్రభుత్వాస్పత్రిలో సిటీస్కాన్, పాలియేటీవ్ కేర్ యూనిట్ డయాలసిస్ కేంద్రం ఏర్పాటుచేశామని జగిత్యాల మెడికల్‌హబ్‌గా మారిందన్నారు. గర్భిణులకు ఇబ్బందుల్లేకుండా చికిత్స అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, ఎంపీపీ రాజేంద్రప్రసాద్, గట్టు సతీశ్, బాలముకుందం, సందీప్‌రావు పాల్గొన్నారు.

దోబీఘాట్‌ను మోతెకు మార్చాలి

పట్టణంలోని చింతకుంటకు కేటాయించిన దోబీఘాట్‌ను మోతెకు మార్చాలని రజక సంఘం నాయకులు ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఆయన స్పందిస్తూ మార్పించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. జగిత్యాల క్లబ్ ఎన్నికల్లో సెక్రటరీగా గెలిచిన నారాయణరెడ్డిని అభినందించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు శివకేసరిబాబు, జగన్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు త్వరగా పూర్తిచేయాలి

అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. సోమవారం తీన్ఖని వద్ద రూ.కోటితో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, నాణ్యతతో కూడిన పనులు చేయాలని, ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట నాయకులున్నారు.

‘మిషన్ వాత్సల్య’ పథకం వినియోగించుకోవాలి


అవగాహన కల్పిస్తున్న నిషాంత్ కార్తికేయ

మల్లాపూర్: కేంద్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న ‘‘మిషన్ వాత్సల్య’’ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ రాష్ట్రనాయకుడు పూదరి నిషాంత్ కార్తికేయ అన్నారు. సోమవారం మల్లాపూర్ మండల కేంద్రంతో పాటు వేంపల్లి, వెంకట్రావ్‌పేట, ముత్యంపేట గ్రామాల్లో ‘మిషన్ వాత్సల్య’ పథకంపై అవగాహన కల్పించారు. పేదరికం, నిరాదరణకు గురైన విద్యార్థులు చదువుకు, వైద్యానికి దూరం కావొద్దని ప్రధాని మోదీ ‘ మిషన్ వాత్సల్య’ పథకం ప్రవేశపెట్టారన్నారు. ఈ పథకానికి 18 ఏళ్లలోపు వారు అర్హులని వారికి నెలకు రూ.4వేల ఆర్థికసాయం అందిస్తారన్నారు. అర్హులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలు గ్రామాల్లో మిషన్ వాత్సల్య పథకంపై విస్తృతంగా ప్రచారంచేసి అర్హులతో దరఖాస్తులు చేయించాలన్నారు. నాయకులు శ్రీనివాస్‌రెడ్డి,బీజేపీ జిల్లా కార్యదర్శి ఎర్రలక్ష్మీ, పట్టణఅధ్యక్షుడు లవంగ శివకుమార్, బీజేవైఎం మండల ప్రధానకార్యదర్శి ముత్యాల రాకేశ్, నాయకులు పుప్పాలమహేశ్, ఎర్రరాజు, బెజ్జారపు ధనుష్,బండి స్వామి గుండా నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

వాసవీమాత ఆలయంలో కుంకుమపూజలు




కుంకుమ పూజల్లో పాల్గొన్న మహిళలు

రాయికల్: పట్టణంలోని వాసవీమాత ఆలయంలో ఆలయ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు చేశారు. మహిళలు కుంకుమపూజలు చేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు గంప ఆనందం, ఆలయకమిటీ చైర్మన్ సత్యనారాయణ పాల్గొన్నారు.

ఘనంగా శివపార్వతుల కల్యాణం

ధర్మపురి: మండలంలోని జైనా గ్రామంశ్రీ రామలింగేశ్వర, మార్కండేయ స్వామి ఆలయంలో సోమవారం శివపార్వతుల కల్యాణం ఘనంగా నిర్వహించారు. మంత్రి సతీమణి కొప్పుల స్నేహలత హాజరయ్యారు. కల్యాణం అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. స్వామివారి కల్యాణ వేడుకలకు సర్పంచ్ మహేశ్, ఆలయకమిటీ చైర్మన్, యూత్ సభ్యులు, భక్తులు తదితరులున్నారు.

మూడు గంటల నిరీక్షణ..దరఖాస్తులు నిల్..


మల్యాల ప్రజావాణిలో పాల్గొన్న అధికారులు

మల్యాల: మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి ఒక్క దరఖాస్తు కూడా రాకపోవడంతో అధికారులు మూడు గంటలు నిరీక్షించారు. ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు మండలంలోని వివిధ ప్రభుత్వ విభాగాల అధికారులు ప్రజావాణిలో పాల్గొన్నారు. ప్రజావాణిపై ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన లేకపోవడంతోనే ఫిర్యాదులు రావడం లేదనే చర్చజరుగుతోంది. ఇకనైనా గ్రామాలవారీగా స్థానిక అధికారులు క్షేత్రస్థాయిలో ప్రజావాణిపై అవగాహన కల్పించాలని స్థానికులు కోరుతున్నారు.

దివ్యాంగులు 50 శాతం సబ్సిడీ సద్వినియోగం చేసుకోవాలి

రాయికల్: దివ్యాంగులు 50 శాతం సబ్సిడీని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ మోర హన్మండ్లు అన్నారు. సోమవారం రాయికల్ మున్సిపల్ కార్యాలయంలో కోరుట్ల డిపో మేనేజర్ లక్ష్మీప్రసన్న ఆధ్వర్యంలోరాయికల్ మండలంలోని దివ్యాంగులకు రాయితీ బస్‌పాస్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దివ్యాంగుల వద్దకు వచ్చి బస్‌పాస్‌లు ఇవ్వడం అభినందనీయమన్నారు.కమిషనర్ సంతోష్‌కుమార్ పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుడు మృతి

మల్యాల: మేజర్‌పంచాయతీ పారిశుధ్యకార్మికుడు బాలయ్య అనారోగ్యంతో మృతిచెందాడు. మూడు రోజులుగా జ్వరంతో బాధపడుతున్న బాలయ్య సోమవారం ఉదయం మృతిచెందగా, దహన సంస్కారాలకు గ్రామపంచాయతీ సభ్యులు రూ.10వేలు అందించారు. మృతుడికి భార్య, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. గ్రామ కార్యదర్శి రవీందర్, ఉప సర్పంచ్ పోతరాజు శ్రీనివాస్ పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు పంపిణీ

కోరుట్లరూరల్: మండలంలోని సంగెం గ్రామంలో సీఎంఆర్‌ఎఫ్ నుంచి మంజూరైన రూ.28 వేల చెక్కును లబ్ధిదారుడు వల్లకొండ పెద్దమల్లయ్యకు సోమవారం అందించారు. సర్పంచ్ నర్సయ్య, ఉప సర్పంచ్ సాగరికా వార్డుసభ్యులు, సింగిల్‌విండో డైరెక్టర్లు, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

నిత్య జనగణమన అభినందనీయం



పెగడపల్లి: మండలకేంద్రంలో నిత్యజనగణమన కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనీయమని సర్పంచ్ శ్రీనివాస్ పేర్కొన్నారు. నిత్య జనగణమన కార్యక్రమం ఏర్పాటుచేసి ఏడాది పూర్తవడంతో సోమవారం ఉదయం నిత్యజనగణమన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. జాతీయ గీతాలపనలో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని దేశభక్తిని చాటడం అభినందనీయమన్నారు. ప్రతీరోజు ఉదయం నిత్య జనగణమనలో ప్రతి ఒకరు పాల్గొని జాతీయ స్ఫూర్తిని చాటాలని కోరారు. ఇలాంటి కార్యక్రమం అన్ని గ్రామాల్లో చేపడితే భవిష్యత్ తరాలకు దేశంపై భక్తిభావం పెంపొందుతుందన్నారు. నిత్య జనగణమన విజయవంతంగా కొనసాగుతూ ఏడాది పూర్తిచేసుకున్న సందర్భంగా స్వీట్లు పంచిపెట్టారు.

ఉపాధి పనులు గుర్తించి పనికల్పించాలి


ఉపాధి పనులు ప్రారంభిస్తున్న సర్పంచ్ భూక్య గోవింద్‌నాయక్

మల్లాపూర్: ఉపాధిహామీ పథకంలో చేపట్టాల్సిన పనులను గుర్తించి ఉపాధికూలీలకు పనిదినాలు కల్పించాలని సర్పంచ్ భూక్య గోవింద్‌నాయక్ అన్నారు. సోమవారం మల్లాపూర్ మండలంలోని సిరిపూర్‌లో ఉపాధిహామీ పథకంలో చేపట్టిన పనులకు భూమిపూజ చేసి పనులు ప్రారంభించి మాట్లాడారు. గ్రామంలోఉపాధి హామీ పనులను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ఈజీఎస్ టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్లు, మెట్‌లు, సిబ్బంది కూలీలు పనులు చేపట్టేటప్పుడు ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కూలీలకు పని చేసే స్థలం వద్ద మౌలిక వసతులను కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రంజీత్, వార్డుసభ్యులు, ఫీల్డ్‌అసిస్టెంట్ మమత, కారోబార్ రమేష్, ఉపాధికూలీలు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందు


ఇఫ్తార్ విందులో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్

రాయికల్: పట్టణంలో జమాతే ఇస్లామి హింద్ ఆధ్వర్యంలో సోమవారం ఇఫ్తార్ విందు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రూపొందించిన బుక్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మోర హన్మండ్లు, జమాతే ఇస్లామి హింద్ అధ్యక్షుడు మహ్మద్ నబీ, జిల్లా అధ్యక్షుడు నయిమొద్దీన్, ప్రవక్త గౌసుర్‌రహమాన్, ఎంపీజే అధ్యక్షుడు శంషేర్, మసీద్‌కమిటీ అధ్యక్షుడు మున్ను,మున్సిపల్ వైస్ చైర్మన్ రమాదేవి, నాయకులు రాజిరెడ్డి, ధర్మపురి, కాటిపల్లి గంగారెడ్డి, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

మైనార్టీల సంక్షేమానికి కృషి

మల్లాపూర్: మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని సర్పంచ్ భూక్య గోవింద్‌నాయక్ అన్నారు. సోమవారం మల్లాపూర్ మండలంలోని సిరిపూర్‌లోని మజీద్‌లో ముస్లింలకు బట్టలు పంపిణీ చేశారు. ఎంపీటీసీ ఏనుగు రాంరెడ్డి, పంచాయతీ కార్యదర్శి రంజీత్, మజీద్ సదర్ సమీర్, మజీద్ కమిటీ సభ్యులు బాబుమియా, మహమ్మద్ రహీం, జమాల్, ఇమామ్,సాదుల్లా తదితరులు పాల్గొన్నారు.

‘ప్రజావాణి’ సద్వినియోగం చేసుకోవాలి


దరఖాస్తులు స్వీకరిస్తున్న కమిషనర్

మెట్‌పల్లి: సమస్యల పరిష్కారానికి నిర్వహిస్తున్న ప్రజావాణిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ జగదీశ్వర్‌గౌడ్ సూచించారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ఆయన పాల్గొన్నారు. ఆరుగురు వివిధ సమస్యలపై దరఖాస్తులు అందించగా క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్య పరిష్కరించడానికి కృషిచేస్తామన్నారు.

‘బలగం’ దర్శకుడిపై చర్యలు తీసుకోవాలి

ఇబ్రహీంపట్నం: ఇటీవల విడుదలైన ‘బలగం’ చిత్రంలో ఎంపీటీసీలను కించపరుస్తూ మాట్లాడిన సన్నివేశాలు ఉన్నాయని దర్శకుడు వేణుపై చర్యలు తీసుకోవాలని ‘ప్రజావాణి’లో ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు పానకంటి వెంకట్ ఆధ్వర్యంలో తహసీల్దార్ మహేశ్వర్‌కు విన్నవించారు. తమ గౌరవాన్ని గౌరవాన్ని కించపరిచేలా చిత్రంలో సన్నివేశం వ్యాఖ్యాలు తమ మనోభావాలు దెబ్బతిస్తున్నాయని ఆ వ్యాఖ్యలను తొలగించాలని కోరారు.మండల పరిషత్ ఉపాధ్యక్షుడు నోముల లక్ష్మారెడ్డి, ఎంపీటీసీలు తిమ్మణి రా ములు, జైలేష్, నాయకులు దొంటి జీవన్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

చెరువును తమకే కేటాయించాలి

కొడిమ్యాల: మండలకేంద్రంలోని చెరువుమట్టితో చాలా ఏళ్లుగా మట్టితో కుండలు చేసుకుంటూ ఉపాధి పొందుతున్నాయని, ప్రస్తుతం ముదిరాజ్ కులస్తులు చేపలు వేసుకునేందుకు మట్టిని తీసి చెరువు ఆక్రమించుకుంటున్నారని కొడిమ్యాల కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో ప్రజావాణిలో తహసీల్దార్ స్వర్ణకు వినతిపత్రం సమర్పించారు. చెరువు ఆక్రమించుకోవడంతో తాము ఉపాధి కోల్పోతామని, అధికారులు స్పందించి పనులను అడ్డుకుని చెరువును తమకే కేటాయించాలని వారు కోరారు.

యువత సన్మార్గంలో ముందుకెళ్లాలి


బహుమతులు అందిస్తున్న పుప్పాల వినోద్

మల్లాపూర్: యువత సన్మార్గంలో ముందుకెళ్లాలని కాంగ్రెస్ నాయకులు పుప్పాల వినోద్ అన్నారు. సోమవారం మల్లాపూర్ మండలంలోని రాఘవపేట నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే కొమొరెడ్డి రామ్ స్మారక క్రికెట్ టోర్నీ విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత మానసిక వికాసానికి క్రీడలు దోహదపడుతాయన్నారు. 50 ఏళ్ల రాజకీయంలో పేదలకు అండగా నిలిచిన నాయకుడు కొమొరెడ్డి రామ్ అన్నారు. ఆయన మృతి బాధకరమన్నారు.కాంగ్రెస్ నాయకులు క్రీడాకారులు పాల్గొన్నారు.

కాలిన మీటర్ల పరిశీలన

ఇబ్రహీంపట్నం: మండలకేంద్రంలో ఇందిరాగాంధీ చౌరస్తా ఏరియాలో వారం రోజుల క్రితం 11కేవీ విద్యుత్ వైరు తెగి ఎల్‌టీ వైర్‌పై పడడంతో విద్యుత్ మీటర్లు, హైమాస్ట్‌లైట్లు, వీధి దీపాలు కాలిపోయా యి. దీంతో సోమవారం విజిలెన్స్ ఏడీఈ రాంకుమార్, ఏఈ సతీశ్ కాలిన మీటర్లను పరిశీలించి వా టి స్థానంలో కొత్త మీటర్లు అమర్చుతామన్నారు.